ఏప్రిల్ 26, 2017

# భారతీయ రిజర్వ్ బ్యాంక్ రెండు ఆథరైజ్డ్ డీలర్ బ్యాంకులపై నగదు జరిమానా విధించినది

FEMA 1999 క్రింద పాటించవలసిన నివేదికా నిబంధనలను ఉల్లంఘించిన కారణంగా, భారతీయ రిజర్వ్ బ్యాంక్, ఈ క్రింద తెలిపిన రెండు బ్యాంకులపై నగదు జరిమానా విధించినది. జరిమానా వివరాలు:

| **క్రమ సంఖ్య** | **బ్యాంకు పేరు** | **జరిమానా మొత్తం ₹** |
|---|---|---|
| 1. | ది హాంగ్‌కాంగ్ అండ్ షాంఘై బ్యాంకింగ్ కార్పొరేషన్ | 70,000 |
| 2. | కోటక్ మహీంద్రా బ్యాంక్ | 10,000 |

రిజర్వ్ బ్యాంక్ జారీ చేసిన సూచనలు/ఆదేశాలు/మార్గదర్శకాల ఉల్లంఘనలు పరిగణనలోకి తీసుకొని, సెక్షన్ 11(3), FEMA 1999 ద్వారా రిజర్వ్ బ్యాంకుకు దఖలుపరచబడిన అధికారాలతో ఈ జరిమానాలు విధించడంజరిగింది.

ఈ బ్యాంకులకు, రిజర్వ్ బ్యాంక్ షోకాజ్ నోటీస్ జారీ చేసింది. వీటికి, బ్యాంకులు లిఖిత పూర్వకంగా జవాబులు, మౌఖిక నివేదనలు సమర్పించినవి. ఈ విషయంలో నిజానిజాలు, బ్యాంకులు సమర్పించిన జవాబులు, పరిశీలించిన తరువాత, ఈ ఉల్లంఘనలు

నిరూపించబడినట్లు, అవి నగదు జరిమానా విధించదగినవేనని, రిజర్వ్ బ్యాంక్ నిర్ణయానికి వచ్చింది.

**అజిత్ ప్రసాద్**

అసిస్టెంట్ అడ్వైజర్

**పత్రికా ప్రకటన: 2016-2017/2896**